# ప్రజలంతా దైవంగా భావించేది వైద్యులనే

**రేపల్లె రూరల్, న్యూస్‌లైన్:** కులమతాలకతీతంగా ప్రజలు దైవంగా భావించేది వైద్యులనేనని ఎంసీపీ ఎడ్యుకేషన్ విభాగం కార్యదర్శి ప్రబల సుబ్రహ్మణ్యం తెలిపారు. డాక్టర్స్‌డేను పురస్కరించుకుని సోమవారం స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో వివిధ రంగాల ప్రముఖులను సోమవారం ఎంసీపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దైవంతో సమానమైన డాక్టర్లు నిస్వార్థంగా సేవలు అందించి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బీవీ బ్రహ్మారావు, గాయకుడు నటరాజ్, నల్లూరు వృద్ధాశ్రమ నిర్వాహకుడు రవికల్యాణ్ చక్రవర్తిలను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఎంసీపీ కార్యదర్శి కె.రత్నాకర బాబు, డాక్టర్లు ఎన్‌బీ రాజేంద్రప్రసాద్, కె.వాసుదేవ రావు, ప్రభాకరరావు, సభ్యులు పావులూరి శ్రీనివాస రావు, రామకృష్ణబాబు, వడ్లమూడి సాంబశివరావు, దాసరి స్వతంత్రప్రసాద్ పాల్గొన్నారు.




**సన్మానిస్తున్న ఎంసీపీ ఎడ్యుకేషన్ విభాగం కార్యదర్శి ప్రబల సుబ్రహ్మణ్యం, ఎంసీపీ సభ్యులు**

# ఘనంగా వైద్యుల దినోత్సవం

**రేపల్లె, న్యూస్‌టుడే:** వైద్యుల దినోత్సవం సందర్భంగా రేపల్లె ఎంసీపీ మందిరంలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇటీవల పదో తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుడివాడ ఏఎన్నార్ కళాశాల గ్రంథాలయాధికారి పావులూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు, పెద్దల్ని గౌరవించడం మన సంప్రదాయమన్నారు. సన్మాన గ్రహీతలు నల్లూరు వృద్ధాశ్రమ నిర్వాహకులు కళ్యాణ చక్రవర్తి, పురపాలక సంఘ ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానందం, రాష్ట్ర అవార్డు గ్రహీత గాయకులు నటరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసీపీ సభ్యులు డాక్టర్ వాసుదేవరావు, డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, డాక్టర్ రాధాకృష్ణ మూర్తి, డాక్టర్ ఎన్‌బీ రాజేంద్రప్రసాద్, డాక్టర్ ప్రభాకరరావు, ప్రభల సుబ్రహ్మణ్యం, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



**ప్రముఖులను సన్మానిస్తున్న నిర్వాహకులు**